VICTORY

విక్టరీ

# సందేహాలు - సమాధానాలు

ఈశ్వర్



# సందేహాలు - సమాధానాలు

ఈశ్వర్ స్వామి

© Ln. I. Ramakumar, PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ - 2013

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
**ఫోన్ : 0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
**ఫోన్ : (0866) 2570192, 2570309**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం. ఏవిషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 31712393082 సాయి వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# సందేహాలు - సమాధానాలు


రచయిత :

శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి శిష్యులు

**ఈశ్వర్ స్వామి**

శ్రీకాళహస్తి

సెల్ : 99480 23503



## విక్టరీ పబ్లిషర్స్

# 30-17-18, వారణాశి వారి వీధి, సీతారామపురం,

విజయవాడ - 520 002. ఫోన్ : 2444156

## నా మాట...

నేటి ఈ సమాజంలో గురువులు అంతటాదొరకుతారు. సద్గురువులు అరుదుగా దొరుకుతారు. అట్టి సద్గురువులే మాద్గురు దేవులు, పూజ్య పాదులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు. 1950లో శ్రీకాళహస్తి నందు శ్రీశుకబ్రహ్మాశ్రమాన్ని స్థాపించారు.

1961 సం॥లో 13 సంవత్సరముల వయస్సులో శ్రీస్వామివారి సేవకు నాకు అవకాశం కల్పించారు. స్వామివారి హృదయములో కాస్త చోటు ఇవ్వమని కోరాను. హృదయమంతా నాకే ఇచ్చారు. నా హృదయములో అణువణువునా వారే వున్నారు. వారి అవసరాలు ఏమైనా ఈశ్వర్, ఈశ్వర్ అని నా చెవిలో వేసేవారు అది నా అదృష్టము. నా పూర్వజన్మ సుకృతము

భక్తులు శ్రీస్వామివారిని దర్శించి వారి ఆశీస్సులు పొందేవారు. తదుపరి తీరిగ్గా కూర్చొని వారి సందేహాలు, సమస్యలు నాతో చెప్పుకొనేవారు. గురుదేవుల ఆశీస్సులతో వారి సందేహాలకు తగిన సమాధానము చెప్పుట వలన సంతృప్తిచెందేవారు. ఆనాటి నుండి ఈనాటి వరకు అందరికి వున్న సందేహాలను ఒకచోట చేర్చి, సమాధానాలు అందించి సంతృప్తిపరచు ఉద్దేశ్యమే **"సందేహాలు – సమాధానాలు"**అను ఈ గ్రంథము వెలువడుటకు మూలకారణం.

ఈ గ్రంథం మీరు చదవండి. మీస్నేహితులతో చదివించండి. ఈ గ్రంథము వ్రాయుటకు నన్ను ప్రోత్సహించిన విక్టరీ పబ్లిషర్స్ అధినేత **ఇమ్మిడిశెట్టి రామకుమార్** గారికి ధన్యవాదాలు.

**నా ఇతర రచనలు :**

**1. తెలుసుకుంటే మంచిది**

**2. మంచి మాటలు**

**3. భారతంలో సరిగమలు**

ఈ మూడు రచనలను మీరు చదవండి. మీ స్నేహితుల జన్మదినం మరియు పండుగల శుభాకాంక్షలతో ఈ గ్రంథాలు బహుమతిగా (గిఫ్టు)గా ఇచ్చి చూడండి. ఫలితం అద్భుతమని గమనించగలరు.

**– ఈశ్వర్‌స్వామి**

# సందేహాలు - సమాధానాలు

## 1. భక్తులు సమర్పించే ముడుపులు చేసే మొక్కుబడులు మంచి ఫలితాలిస్తాయా ?

**సమాధానము :** ఏ మొక్కుబడి అయినా భక్తిని జోడించాలి. భక్తిలేక ముక్తి లేదంటారు పెద్దలు. గుడికి వెళ్ళి కొబ్బరి కాయలు కొట్టి బయటకు వచ్చి తలకాయలు కొట్టేవారున్నారు. పరులకు ఉపకారం చేయవలయుననే మొక్కుబడి భగవంతునికి ప్రీతికరమైన మొక్కుబడి. గుడిలో కొబ్బరికాయ కొట్టి రమ్మన్నాడు తండ్రి. గుడిలో ఎందుకు ఇంట్లో దేవుడికి కొబ్బరి కాయకొట్టిన మంచిదన్నాడు కుమారుడు. ఎందుకు మంచిదిరా! అడిగాడు తండ్రి. గుడిలో కొబ్బరికాయకొట్టిన మనకు ఒక చిప్ప ఇస్తారు గదా! మన ఇంట్లో దేవుడికి కొబ్బరికాయ కొట్టిన రెండు చిప్పలు మనవే గదా! అన్నాడు పుత్రరత్నం. ఇలా లెక్కలు కట్టేవారు లేకపోలేదు.

**మరొక వ్యక్తి** – తిరుమల కొండకు బస్సు ఎక్కినాడు. బస్సు కొండకు బయలుదేరింది. వాడికి కేటాయించిన సీట్లో వాడు కూర్చొనలేదు బస్సులో ఆ చివరినుండి ఈ చివరి వరకు నడుస్తున్నాడు. తోటి ప్రయాణీకులకు ఇబ్బందిగా వుంది వీని వాలకం. ఎందుకయ్యా వాకింగ్ చేస్తున్నావు? అని అడిగారు. నేను కొండకు నడిచి వస్తానని మొక్కుకున్నాను. ఇలా బస్సులో నడిచి నా మొక్కు తీర్చుకుంటున్నానన్నాడు. ఇట్టి మొక్కుబడుల ఫలితాలు ఎలా వుంటాయో ఎవరికి వారే నిర్ణయించుకోవచ్చును.

## 2. పరమానంద శిష్యులు అంటారు. వారి ప్రవర్తన ఎట్టిది..? ఎలా వుంటుంది?

**సమాధానము :** పరమానంద శిష్యుల ప్రవర్తన అదో రకంగా వుంటుంది.

అనగనగా ఒక గురువు, అతనికి ఒక శిష్యుడు. గురువుగారు ఒక రోజు నిద్రపోతూ ఈగ నామీద వాలుచున్నది. నిద్రాభంగం కలిగించుచున్నది. అని శిష్యునికి చెప్పగా.

**గురువుగారూ!** ఈగ పని నేను చూస్తాను. మీరు నిద్రలోకి వెళ్ళండి అన్నాడు శిష్యుడు. ఈగ గురువు మీద వాలింది. విసనకర్రతో విసిరాడు. ఆ ఈగ తిరిగి మరల వచ్చి వాలింది మరల విసిరాడు. మరల వచ్చి వాలింది శిష్యునికి విసుగు పుట్టింది.

గురువుగారికి నిద్రా భంగం చేస్తున్న ఈ ఈగకు బుద్ధి చెప్పాలనుకున్నాడు. అటు వెళ్ళి ఒక మంచి కర్ర తెచ్చాడు. ఈగ యథావిధిగా వచ్చి గురువుగారి మీద వాలింది. కర్రతో గట్టిగా వాయించాడు ఈగ ఎగిరిపోయింది. గురువుగారికి దెబ్బతగిలింది. ఎందుకురా! నన్ను అంత దెబ్బ కొట్టావు అన్నాడు గురువుగారు. మిమ్ముకాదు స్వామీ! ఈగను కొట్టాను. అది ఎగిరి పోయింది. మీకు తగిలింది అన్నాడు శిష్యుడు. ఇట్టి వారినే పరమానంద శిష్యులు అంటారు. వారి ప్రవర్తన విలక్షణంగా వుంటుంది అంటారు గురుదేవులు.

**మరో వ్యక్తి** ఒక గురువు వద్దకు వచ్చి స్వామీ నన్ను మీ శిష్యునిగా చేర్చుకొనండి అన్నాడు.

నీవు శిష్యునిగా పనికిరావు అన్నాడు గురువుగారు. అయితే గురువుగా పనికొస్తానేమో చూడండి. గురువుగా చేర్చుకున్నా, నాకు అభ్యంతరం లేదు అన్నాడు.

ఒక గురువుగారు రాత్రిపూట ఎద్దు బండిలో శిష్యులతో బయలుదేరాడు. కాస్త నిద్రపోతాను సామానులు జాగ్రత్తగా చూస్తూ వుండండి అని నిద్రపోయారు గురువుగారు. కొంత సమయానికి గురువుగారు నిద్రలేచి సామానులు కొన్ని లేనట్లు గమనించారు. ఏరా సామానులు ఏమయ్యాయి అన్నారు. బండినుండి కింద పడ్డాయి అన్నారు శిష్యులు. ఎందుకు తీయలేదురా అన్నారు గురువుగారు. చూస్తూ వుండమన్నారుగదా! తీయమని చెప్పలేదుగదా! మీ మాట ధిక్కరించకూడదని సామానులు జారిపడిపోతున్నా చూస్తూనే వున్నాము అన్నారు శిష్యులు.

ఇక మీదట బండినుండి ఏది పడ్డా తీసి బండిలో వేయండి అన్నారు గురువుగారు. సరే అని శిష్యులు తల వూపినారు. కాసేపటికి ఎద్దు పేడ వేసింది. తీసి బండిలో విసిరికొట్టారు. గురువుగారి ముఖంపై పడింది పేడ. ఏమిటిరా ఇది అన్నారు గురువుగారు. బండి నుండి ఏమి పడ్డా తీసి బండిలో వేయమన్నారుగదా. ఎద్దు పేడ వేసింది తీసి బండిలో వేశామన్నారు శిష్యులు. ఇలా బుద్ధిలేని పనులు చేయకండి అన్నారు గురువుగారు. అందులకు శిష్యులు, **గురుదేవా!** బండి నుండి పడిన వస్తువులు ఏమి తీయాలో, ఏది తీయరాదో ఒక లిస్టు వ్రాసి ఇవ్వండి. మేము ఆ లిస్టును అమలు చేస్తామన్నారు శిష్యులు. చీకటిలో ఒక టార్చి లైటు సహాయముతో తీయవలసిన సామానుల లిస్టు వ్రాసి శిష్యులకిచ్చారు గురువుగారు.

కొంత దూరము పోగానే ఒక చిన్న కాలువ వచ్చింది. బండి కాలువదాటుతూ వుండగా గురువుగారు బండినుండి జారి కాలువ నీళ్ళలో పడి కొట్టుకొనిపోతున్నారు.

**అప్పుడు శిష్యులు గురువుగారు వ్రాయించిన లిస్టు చూస్తున్నారు. తీయవలసిన లిస్టులో గురువుగారి పేరు లేదు. కావున గురువుగారిని తీయరాదని తీర్మానించుకున్నారు శిష్యులు.**

తస్మై శ్రీ గురవేనమః అంటూ గురువుగారి ప్రార్థన చేశారు శిష్యులు.

**మరో గురువుగారు :**

యాత్రకు వెళ్ళి రెండు రోజులలో వస్తాను తలుపులు జాగ్రత్త అని శిష్యులకు చెప్పి వెళ్ళారు. యాత్ర పూర్తి చేసుకొని గురువుగారు ఆశ్రమానికి రాగానే గదిలో సామానులు అన్ని దొంగలు దొంగిలించినట్లు గ్రహించి శిష్యులతో దొంగలు పడ్డా మీరు గమనించ లేదా? అని అడిగారు.

అందులకు శిష్యులు – **గురువర్యా! తలుపులు జాగ్రత్త** అని గదా మీరు చెప్పింది తలుపులు భద్రంగా వుంచాముగదా! అన్నారు. గురువుగారు నవ్వుకున్నారు. వీరు నవ్వుతెప్పిస్తారు. పరమానందం పొందుతారు కావుననే పరమానంద శిష్యులని పిలవబడుచున్నారు. ఇట్టి తెలివితక్కువ శిష్యులనే పరమానందయ్య శిష్యులు అంటారు.

## 3. ఇక్కడ వున్న యావదాస్తిని పరలోకానికి పట్టుకెళ్ళుటకు ఏదైనా మార్గము ఉన్నదా!?

**సమాధానము :** ఈ ప్రశ్న అందరికి అవసరమైన ప్రశ్న. విదేశాలకు వెళ్ళాలనుకున్న వారికి ఇచటి నోట్లకట్టలు అక్కడ చెల్లవు. వాటిని డాలర్లుగ ఆయాదేశపు కరెన్సీగా మార్చుకొని అచట చక్కగా ఉపయోగించుకొందురు.

అలాగే ఇచటవున్న యావదాస్తిని దానధర్మముల ద్వారా పుణ్యము ఖాతాలో జమ చేసుకొన్నచో అది ఇతర లోకములో మనము ఉపయోగించుకొనవచ్చును. **ఇంకెందుకు ఆలస్యము మరుక్షణము మనది కాదు.రేపు అను పదానికి రూపులేదు.** కావున మనదగ్గర మురిగిపోతున్న ధనరాసులను దానము చేయండి. పరోపకార కార్యాలకు వినియోగించండి. తద్వారా 'పుణ్యము' అను డాలర్లుగా మార్చుండి. పునీతులుకండి.

యూనివర్సల్ రిజర్వు బ్యాంకిలో ఖాతా తెరవండి. యావదాస్తిని పుణ్యం ఖాతాలో ఫిక్సిడ్ డిపాజిట్ చేయండి. **'సుఖము' అను** వడ్డీని **పొందండి.** పొరపాటున కూడా ఆ బ్యాంకిలో **'పాపాన్ని' డిపాజిట్ చేయకండి.** పాపం చేశారా! మీరు ఖాతా తెరవకపోయినా ఆటోమేటిక్‌గా 'పాపం' మీ ఖాతాలో డిపాజిట్ అయి వుంటుంది. దానికి వద్దన్నా వడ్డీ

అందిస్తారు. **పాపానికి 'దుఃఖము' అను వడ్డీ తీసుకోవలసిందే.** వాడుకోవలసిందే అనుభవించ వలసిందే. ఆలోచించి నిర్ణయించండి. 'పుణ్య కార్యాము చేయుటకు బద్దకించకండి.

## 4. గర్వాన్ని వదిలించుకోవాలంటే మార్గాలు ఉన్నాయా ?

**సమాధానము :** కొందరికి గర్వము అధిక మోతాదులో వుంటుంది. అధికమైన గర్వము... అధోగతికి మూలం. నా తల ఎవరివద్ద వంచనని గర్విస్తున్నావు. మంగలివద్ద తప్పక వంచుచున్నావు. దేనికొరకు గర్వము. ఎందుకొరకు గర్వము. గర్వించాలనుకుంటే **మానవునిగా జన్మించినందులకు గర్వించు. కాని మానవత్వానికి మలినం అంటించకు.** ఈ అనంత భూగోళములో.. ఆసియా ఖండమెంత? ఈ ఆసియా ఖండములో... భారతదేశమెంత? భారతావనిలో.. ఆంధ్రావని ఎంత ఆంధ్రలో.... జిల్లా ఎంత? జిల్లాలో... ఊరెంత? ఊరిలో... ఇల్లెంత. ఇంటిలో... మనమెంత.

ఈ అనంత విశ్వములో ఒక మూలపడి ఉండు జానెడు జీవుడు సర్వజ్ఞుడగు పరమాత్మను విమర్శిస్తున్నాడు. విస్మరిస్తున్నాడు. అంతా తన వలననే తెల్లవారుచున్నదని మిడిమిడి జ్ఞానముతో మురిసిపోతున్నాడు. ముచ్చటపడుచున్నాడు.

అన్నీ తనకే తెలుసుననే.. అహంకారం వద్దు. అన్ని తెలిసినవాడు.. ఒక్కడే వున్నాడని మరువవద్దు. ఆ ఒక్కడే... పరమాత్మ అని తెలుసుకుని బుద్ధిమంతుడివి కమ్ము.

## 5. గర్వము ఎన్ని విధముల ఉంటుందో ఒక చిన్న ఉదాహరణ

**సమాధానము :** ఒకానొక ధనవంతుడు పది అంతస్థుల భవనం నిర్మించాడు. ఆ ఊరికి వచ్చిన పెద్ద పెద్దవారిని ఆహ్వానించి తన భవనమును చూపించి ఆ భవనమును గురించి వారి వారి అభిప్రాయములను పుస్తకములో వ్రాయించేవాడు. మా జీవితములో ఇంతటి చక్కటి భవనం చూడలేదు. ఇంద్రభవనం, చంద్రభవనమని అందరూ గొప్పగా వర్ణించి వ్రాసేవారు.

ఒక సాధువు ఒకరోజు ఆ ఊరికి రాగా యథావిధిగా ఆ సాధువుగారిని కూడా ఆహ్వానించి ఆ భవనమును చూపించి అభిప్రాయమును వ్రాయమన్నాడు. నేను చెప్పింది మీరు వ్రాసుకోమన్నాడు. **ఈ భవనము చాలా చాలా బాగుంది. కాని నాకు ఒక్క విషయం ఆలోచిస్తే బాధగా వుంది అన్నాడు. ఏమిటి స్వామీ మీ బాధ అన్నాడు భవన యజమాని. ఏదో ఒక రోజు అందరూ చస్తారు గదా! మీరు పదవఅంతస్తులో చనిపోతే లిఫ్టు పనిచేయకపోతే మిమ్ము దింపేవారు చస్తారుగదా! అన్నాడు ఆ సాధువు.**

ఆ మాటలు విన్న ధనవంతుడికి జ్ఞానోదయమయింది. మూణ్ణాళ్ళ ముచ్చటకు మురిసిపోతున్నామనే ఆలోచన గలిగింది. **'భవనములో నివసించే వారికి భక్తిలేనిచో 'భ' అక్షరము పారిపోతుంది. మిగిలింది వనము. వనములో జంతువులుంటాయి.** అని చమత్కరిస్తారు గురుదేవులు.

న్యూటన్ పేరు వినని వారుండరు. ఆయన ఒకరోజు మామిడిచెట్టు క్రింద కూర్చొన్నాడు. పండు చెట్టుపై నుండి క్రింద పడింది. పండు పైకెందుకు పోలేదు. కిందకే ఎందుకు పడింది. ఇంతవరకు ఈ ఆలోచన ఎవరికీ రాలేదు. భూమికి ఆకర్షణ శక్తి కలదు అను రహస్యమును కనుగొని ప్రపంచమునకు చాటినాడు. ఆయన ఘనతను గురించి అందరూ పెద్దగా గొప్పగా చెప్పుచుండిరి. నేనొక చిన్న పిల్లవానిని నా గొప్ప తనమేమి లేదన్నాడు న్యూటన్.

I am a child picking up small pebbles on the shore of gaigantic ocean of Truth.

సత్యమను మహాసముద్రము ఒడ్డున చిన్న చిన్న గులకరాళ్ళు ఏరుకొనే పిల్లవాడిని నేను. చూచారా! అహంకారము అణుమాత్రము లేని ఇట్టి వారు చాలా మంది అక్కడక్కడ వుంటారు.

నిండు కుండ... తొణకదు అను సామెత వుండనే వుంది.

అహంకారము వద్దు

నిరహంకారమే ముద్దు.

## 6. ఏడుపు ఎన్ని రకాలు ....?

**సమాధానము :** వెతికినా దొరకనిది ఏడుపు లేని ఇల్లు. బిడ్డలు లేకపోతే..ఒక విధమైన ఏడుపు. పుట్టిన బిడ్డ ఏడవకపోతే. బిడ్డ ఏమైనాడో అని ఇంట్లోని వారంతాఏడుపు.

ఏడుపుతోనే జీవితం ప్రారంభం

బిడ్డ వున్నా ........................................................ ఏడుపు

బిడ్డపోతే ........................................................... ఏడుపు

పాలుచాలకపోతే ................................................. ఏడుపు

పాలు ఎక్కువయితే .............................................. ఏడుపు

ఆటలకు పోనీయకపోతే........................................ ఏడుపు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sandehalu+Samadhanalu](http://kinige.com/book/Sandehalu+Samadhanalu)**

* * *